క్లుప్తంగా

31న ఆసుపత్రి ప్రారంభం



సభకు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు

భాకరాపేట : చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని ఈ నెల 31న ప్రారంభించనున్నట్టు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆవరణలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించారు. రూ.7.25 కోట్లతో 30 పడకల సామర్థ్యం గల భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ భవనాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎంపీడీవో దేవేంద్రబాబు, మెడికల్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి, ఆసుపత్రి కమిటీ సభ్యులు, సర్పంచ్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న జడ్జి గురునాథ్

తిరుపతి లీగల్: తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం మూడో అదనపు జిల్లా జడ్జి గురునాథ్ ప్రారంభించా రు. కోర్టుకు వచ్చే ప్రజలతోపాటు సిబ్బందికి శుద్ధి చేసిన నీటిని అందించడానికి జడ్జి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించినట్లు సిబ్బంది తెలిపారు.

28వ తేదీ వరకు పుస్తక ప్రదర్శన

తిరుపతి ఎడ్యుకేషన్ : భారతీయ విద్యాభవన్ ఆధ్వర్యంలో హరేరామ హరేకృష్ణ రోడ్డులోని వినాయక నగర్ క్వార్టర్స్ మైదానంలో 20వ తేదీన ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శన 28వ తేదీ వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఇందులో టీటీడీ, భవన్స్, అరబిందో సొసైటీ, సైన్స్ యూనివర్స్, ఎమెస్కో(సాహితీ), విజయవాణి ప్రింటర్స్, విశాలాంధ్ర, పల్లవి పబ్లికేషన్స్, మహాగీత మ్యూజిక్, ఇషా ఫౌండేషన్, సైన్స్ ఇన్ వేదాస్, తెలుగు లా బుక్స్, చిల్డ్రన్ బుక్స్‌తోపాటు వైజ్ఞానిక, పౌరాణిక, ఇతిహాస, మనోవైజ్ఞానిక, న్యాయ, చారిత్రక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

మువ్వన్నెల జెండా రెపరెపలు

తిరుపతి డివిజన్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏపీ ఫైర్ అండ్ డిజాస్టర్ డీజీపీ పీవీ సునీల్ కుమార్

తిరుపతి సిటీ : భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛను ప్రసాదించిందని ఏపీ ఫైర్ అండ్ డిజాస్టర్ డీజీపీ పీవీ సునీల్ కుమార్ తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎస్వీయూ సెనేట్ హాల్‌లో అంబేడ్కర్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం విలువలు అన్న అంశంపై సెమినార్ నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర సంస్కృత విశ్వవిద్యాలయం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ బీఆర్ అంబేడ్కర్ ఏ కులానికీ, మతానికి చెందిన వారు కాదన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ వీసీ భారతి, మాజీ రిజిస్ట్రార్ వెంకటనారాయణ, మమత, అంబేడ్కర్ స్టడీ సెంటర్ కన్వీనర్ మురళీకృష్ణ, కో కన్వీనర్ క్రాంతి కుమార్, మించల ప్రదీప్, రమేష్, నాయకులు హరి, సందీప్, చిరంజీవి, కత్తి శివ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు ఆధ్వర్యంలో..

తిరుపతి కల్చరల్: కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు చైర్మన్ డాక్టర్ పీసీ.రాయులు ఆధ్వర్యంలో గాంధీ రోడ్డులో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు. నవజీవన్ వృద్ధాశ్రమంలో మహాత్మాగాంధీని ప్రత్యక్షంగా చూసిన ముగ్గురు స్వాతంత్య్ర సమరయోధులు, అరవముధన్ (90), సీతారామమ్మ (90), జయలక్ష్మి(90)ని సత్కరించారు.

విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ

తిరుపతి కల్చరల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాలవ్యాజీ మున్సిపల్ స్కూల్లో చదువుకుంటున్న విద్యార్థులకు రూ.45 వేల విలువైన స్టీల్ భోజనం ప్లేట్లు అందజేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు, కార్యదర్శి శ్రీధర్, హేమ, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, లక్ష్మి, హెచ్ఎం జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో..

తిరుపతి కల్చరల్: అన్నమయ్య సర్కిల్ తుడా కాంప్లెక్స్ ఆవరణలో తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, రాష్ట్ర అభ్యుదయ రచయిల సంఘం అధ్యక్షుడు రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతి థెరిసా జి.సుజాత, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కె.వాసుదేవన్, కోశాధికారి ఎస్.అయ్యప్ప, ఉపాధ్యక్షుడు మల్లిశెట్టి రవి పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో...

తిరుపతి మంగళం : తిరుపతి టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎస్పీ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు.

తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో...

తిరుపతి అర్బన్: తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో నిషాంత్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జెండా ఎగురవేసి స్వాతంత్య్ర సమరయోధుల పోరాటాలను గుర్తు చేసుకున్నారు.

తిరుపతి రూరల్‌లో...

తిరుపతి రూరల్: జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో డీసీఎల్ బాలునాయక్, ఎస్పీడీసీఎల్ తిరుపతి సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ కృష్ణారెడ్డి, తిరుపతి రూరల్ మండల కార్యాలయంలో ఎంపీపీ వేముల యశోద జాతీయ జెండాను ఎగురవేశారు.

చంద్రగిరిలో...

చంద్రగిరి: మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

రామచంద్రాపురంలో...

రామచంద్రాపురం: మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు.

చిన్నగొట్టిగల్లు మండలంలో...

భాకరాపేట : చిన్నగొట్టిగల్లు మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు, హెచ్ఎంలు జాతీయ జెండాను ఎగురవేశారు. భాకరాపేట, యడమవారిపల్లె పాఠశాల విద్యార్థులు దేశ నాయకుల వేషధారణతో ఆకట్టుకున్నారు. ఎర్రావారిపాళెం మండలంలోనూ అధికారులు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి నాయకుల సేవలను కొనియాడారు.



ఆర్డీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఆర్డీవో నిషాంత్‌రెడ్డి



స్వాతంత్య్ర సమరయోధులను సత్కరిస్తున్న డాక్టర్ పీసీ.రాయులు

పాకాలలో..

పాకాల: మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి జెండాను ఎగరవేశారు.

వెరిటాస్ సైనిక్ స్కూల్‌లో..

రామచంద్రాపురం: సీరామాపురం సమీపంలోని వెరిటాస్ సైనిక్ స్కూల్‌లో అధినేత శేషారెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



తిరుపతి మంగళం : గణతంత్ర దినోత్సవంలో టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీలు



ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న రుయా అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ బండ్ల చంద్రశేఖర్‌రాయల్, ఉద్యోగ సంఘాల నాయకులు

డాక్టర్ మల్లం మోహన్ సేవలు ఆదర్శనీయం

- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- తొండవాడలో మెగా కంటి వైద్య శిబిరం



వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మల్లం మోహన్

చంద్రగిరి: వృత్తిరీత్యా సుమారు 40 ఏళ్ల క్రితం అమెరికాలో స్థిరపడినప్పటికీ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సొంతూరిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ మల్లం మోహన్, పద్మ దంపతులు ఆదర్శనీయమని తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. తొండవాడలో శుక్రవారం మల్లం మోహన్ దంపతుల ఆధ్వర్యంలో చెన్నై శంకర నేత్రాలయ సహకారంతో ఉచిత కంటి చికిత్స, ఆపరేషన్ క్యాంపును ఏర్పాటు చేశారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, సొంత గ్రామాన్ని ఎప్పటికీ మరువకూడదన్నారు. మల్లం మోహన్ దంపతులు సుమా రు 30 ఏళ్లగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి గొప్ప వారిని తాను స్ఫూర్తిగా తీసుకుంటున్నట్లు తెలిపారు.

ప్రపంచంలోనే ఏకైక మొబైల్ ఆపరేషన్ థియేటర్

ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా మొబైల్ ఆపరేషన్ థియేటర్ శంకర్ నేత్రాలయకు మాత్రమే ఉందని ప్రవాస భారతీయుడు మల్లం మోహన్ తెలిపారు. తాను అమెరికాలోని కాలిఫోర్నియాలో స్థిరపడినా తన జన్మభూమిపై మమకారం తగ్గలేదన్నారు.

దేశంలోనే ఆదర్శ నగరంగా తిరుపతి

- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం : ఎన్నడూ లేనంతగా తిరుపతిని దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దామని డిప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం ఎంఆర్‌పల్లెలో వన్నెరెడ్డి కులస్తులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ రూ.1,700 కోట్లతో తిరుపతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. తిరుపతిలో ట్రాఫిక్‌కు చెక్ పెట్టేందుకు 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించామన్నారు. ఫ్రీలెఫ్ట్‌లు, ప్రధాన కూడళ్లలో విద్యుత్ అలంకరణలతో తిరుపతి రూపురేఖలు మార్చినట్టు చెప్పారు. తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా మార్చేందుకు నగరంలో 5 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఐటీ హబ్‌లు తీసుకొస్తామన్నారు. ఓట్లు కోసం అవి చేస్తాం, ఇవి చేస్తామని ప్రగల్భాలు పలికే వారిలా కాకుండా తాము అభివృద్ధి చేశాకే ప్రజల్లోకి వచ్చి ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామన్నారు. జగనన్న చేసిన మంచిని గుర్తు పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



క్రీడలను ప్రారంభిస్తున్న మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి ఎడ్యుకేషన్ : పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించినప్పుడే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. తిరుపతి న్యూబాలాజీకాలనీలోని భాష్యం పాఠశాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇంట్రాజోనల్ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించారు. మేయర్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో రుయా డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారావు, ఆచార్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ మధుసూదన్‌రావు, భాష్యం విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మణ్, ప్రిన్సిపాల్స్ బాలాజీ, శ్రీనివాసరావు, ఆంజనేయులు, నేతాజీ పాల్గొన్నారు.

మాజీ సైనికులకు సన్మానం



నరసింహారెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మాజీ సైనికులను స్థానిక కొత్తపేటలోని మాజీ సైనికుల భవనంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ సైనికుల త్యాగాలతోనే మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని తెలిపారు. దేశానికి సేవలు అందించిన సైనికులను సత్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి, కార్యదర్శి వెంకటరమణారెడ్డి, మాజీ సైనికులు రాజేంద్రప్రసాద్ రెడ్డి, భక్తవత్సలం, మునిబాబు, చంద్రశేఖర్ రెడ్డి, బాల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో తిరుపతి



గాంధీకి నివాళులర్పిస్తున్న మేయర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి తుడా: తిరుపతి నగరం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని మేయర్ శిరీష తెలిపారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కమిషనర్ హరిత జాతీయ జెండాను ఆవిష్కరించగా మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పాల్గొన్నారు. మేయర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ రాబోవు రోజుల్లో తిరుపతిని మరింత అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్పొరేటర్ ఆంజనేయులు, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధికోసమే టీడీపీ నేతల దుష్ప్రచారం



మాట్లాడుతున్న వాసుయాదవ్

తిరుపతి కల్చరల్: రాజకీయ లబ్ధికోసమే టీడీపీ నేతలు తిరుపతి అభివృద్ధిపై దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసుయాదవ్ దుయ్యబట్టారు. ఆయన శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. శిథిలావస్థకు చేరుకోవడంతోనే టీటీడీ సత్రాలను తొలగించి భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలతో నూతన భవనాలు నిర్మించాలని టీటీడీ పాలక మండలి నిర్ణయం తీసుకుందన్నారు. ఆన్‌లైన్‌లో టెండర్ల ప్రక్రియ చేపట్టి కాంట్రాక్టు అప్పగించనున్నట్టు తెలిపారు. భవన నిర్మాణాల్లో అవినీతి జరిగిందని, కమీషన్లు తీసుకున్నారని టీడీపీ నగర అధ్యక్షుడు వట్టిగుంట శంకర్ నారాయణ అజ్ఞానంతో నిందారోపణలు చేయడం దారుణమన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు అధికార దాహంతో రాజకీయ కుట్రలకు తెర తీస్తూ అఖిల పక్షం పేరుతో సమావే శం ఏర్పాటు చేసి తిరుపతిలో భూ కబ్జాలు సాగుతున్నారని చెప్పడం తగదన్నారు. సమావేశంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్ బ్రహ్మానందరెడ్డి, దినేష్ రాయల్, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీవారి సేవకులకు పురస్కారాలు

తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకు విశేష సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఏవీ ధర్మారెడ్డి పురస్కారాలు అందజేశారు. వారిని అభినందించారు. -తిరుపతి అలిపిరి



ఓ.బాలాజీ, ఎఫ్ఏసీఏవో



ఏ.వేణుగోపాల దీక్షితులు | ఎ.ఎస్.శ్రీకృష్ణ, శేషాచల దీక్షితులు | మల్లికార్జున్, ఓఎస్‌డీ పంచాయతీ | శ్రీనివాసులు, డీఎఫ్‌వో



వెంకటరమణ, చీఫ్ అకౌంట్ ఆఫీసర్ | డాక్టర్ ఎం భాస్కర్‌రెడ్డి, డీఈవో | స్నేహలతారెడ్డి, డెప్యూటీ ఈవో వెల్ఫేర్ | పి దీప, డెప్యూటీ ఎగ్జి.క్యూటివ్ ఇంజనీర్ | ఎస్ ప్రసాద్, ఎగ్జి.క్యూటివ్ ఇంజనీర్ | ఎం రవికుమార్‌రెడ్డి, ఏఈవో



బాలసుబ్రహ్మణం, సూపరింటెండెంట్ | భూపతి, సూపరింటెండెంట్ | అశోక్‌కుమార్ సూపరింటెండెంట్ | కుమారస్వామి , సూపరింటెండెంట్ | సురేష్‌బాబు, సూపరింటెండెంట్ | మోహన్ మురళీ ప్రసాద్



ఎం.గిరిధర్‌రావు, వీజీవో | సాయి గిరిధర్, ఏవీఎస్‌వో | జయకుమార్, సీనియర్ అసిస్టెంట్ | కిషోర్, సీనియర్ అసిస్టెంట్ | మునివెంకటరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ | డి. పార్థసారథి, అసిస్టెంట్ ఇంజనీరు



డి..రామచంద్రారెడ్డి, జాయింట్ డైరెక్టర్ | డాక్టర్ బి.సునీల్‌కుమార్, అడిషనల్ హెల్త్ ఆఫీసర్ | డాక్టర్ భాస్కర్‌రెడ్డి, ప్రొఫెసర్, ఎస్వీ ఆయుర్వేద | డాక్టర్ రేణు, ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రి | డాక్టర్ కుసుమ కుమారి | పి.శివశంకర్, ఈడీపీ



ఆర్.,హేమంతకుమార్, సీపీ టూ పీవో | ఎస్ఆర్ కిరణ్‌కుమార్, పీఎస్ టూ ఈవో | నిహార్ , సీసీ టూ జేఈవో | కేపీ చంద్రశేఖర్ పీఎస్ టూ జేఈవో | కేఎస్ లీలా ప్రసాద్ , పీఎస్ టూ జేఈవో | లక్ష్మణకుమార్ శర్మ, వేదపారాయణదార్



నాగరాజురెడ్డి, ఈడీపీ ఆఫీస్ | ఎం శ్రీనివాసులు నాయక్, బోర్డు సెల్ | కె. గిరిధర్ నాయుడు, తిరుమల టెంపుల్ | వైడీ సుదర్శన్ | ఈశ్వరయ్య, సూపరింటెండెంట్ | రవిచంద్రన్ , సబ్ ఎడిటర్

రాజ్యాంగ పరిరక్షణకు మరో స్వాతంత్య్ర పోరాటం

తిరుపతి కల్చరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను, వ్యవస్థలను ధ్వంసం చేస్తోందని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి మరో స్వాతంత్య్ర పోరాటం తప్పదని ఆచార్య వి.అంజిరెడ్డి తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గంధమనేని శివయ్య భవన్‌లో అభ్యుదయ వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం- అమలు- పాలకుల వైఖరి అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం న్యాయం ప్రతి పౌరునికి ప్రధాన అంశాలుగా రాజ్యాంగం నిర్దేశించిందన్నారు. ప్రస్తుత బీజేపీ పాలనలో వీటికి ముప్పు ఏర్పడుతోందన్నారు.

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

తిరుపతి కల్చరల్: వేమన విజ్ఞాన కేంద్రం, సాహితీ స్రవంతి సంయుక్తంగా వేమన విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన లౌకిక జన కవనం కవి సమ్మేళనం ఆకట్టుకుంది. ఆలూరి రాఘవ శర్మ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రచయితలు, కవులు నెమిలేటి కిట్టన్న, రాజేంద్రప్రసాద్, దూబగుంట రామకృష్ణ, పల్లిపట్టు నాగరాజు, నడ్డి నారాయణ, మల్లారపు నాగార్జున, మునిలక్ష్మి, రొద్దా సురేంద్ర, సోము ఉమాపతి, ఓ.వెంకటరమణ తదితరులు హాజరై తమదైన శైలిలో కవితలు వల్లించారు.

సేవకు ప్రశంసలు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ప్రశంసా పత్రాలు అందజేశారు. వారిని పలువురు అభినందించారు. -తిరుపతి అర్బన్



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న ఓటర్ల విభాగం జిల్లా అధికారి చంద్రశేఖర్



నిషాంత్‌రెడ్డి, తిరుపతి ఆర్డీవో | సతీష్, తిరుపతి డీఎఫ్‌వో | జీ.ఆనందన్, తిరుపతి రిజిస్ట్రార్ | రూసీలక్ష్మి, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్



రామచైతన్యరెడ్డి, ఇ సెక్షన్ ఇన్‌చార్జి-కలెక్టరేట్ | వెంకటరమణ, తిరుపతి అర్బన్ తహసీల్దార్ | జానీ బాషా, తిరుపతి అర్బన్ ఆర్ఐ | రామచంద్రనాయుడు, ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ | సత్యనారాయణ, తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ అధికారి | సుబ్బారెడ్డి, డీఆర్‌డీఏ, ఏపీఎం



అన్వేష్‌రెడ్డి, తిరుపతి కార్పొరేషన్ వైద్యాధికారి | కుప్పయ్య, తహసీల్దార్, కలెక్టరేట్ | శివకుమార్ తిరుపతి రూరల్ ఆర్ఐ | పి.రాజనాల అధ్యాపకుడు | భాను ప్రసాద్ కలెక్టర్ పీఏ | రవి కలెక్టరేట్ ఫొటోగ్రాఫర్